సూర్య
తెలుగు దినపత్రిక
ఆదివారం 04
ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

రాష్ట్రంలో 2.60 లక్షల ఎకరాల చుక్కల

# భూములకు పరిష్కారం..

- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..



2లో...

## అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోండి



## ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటా..

2లో...






# రాష్ట్రంలో 2.60 లక్షల ఎకరాల చుక్కల భూములకు పరిష్కారం..

## - మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** రాష్ట్రంలో 2.60 లక్షల ఎకరాల చుక్కల భూములకు పరిష్కారంఅని చెన్నారెడ్డిపల్లి లో శనివారం అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ దశాబ్దాలుగా బ్రిటిష్ కాలం నుండి పెండింగ్ లో ఉన్న చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేసి, ప్రభుత్వ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఆ సమస్యలను పరిష్కరించి రైతులకు పట్టాలను పంపిణీ చేసి, రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని మంత్రి పేర్కొన్నారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో 326 ఎకరాల చుక్కల భూములకు పరిష్కారం చూపించామన్నారు. అనాదిగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు పంపిణీ చేసే దిశగా చర్యలు చేపట్టి నావురు పల్లి రెవెన్యూ గ్రామంలో 277 కుటుంబాల వారికి 517 ఎకరాలు పట్టాలు పంపిణీ చేయగల్గామన్నరు. చెన్నారెడ్డి పల్లి గ్రామంలో "గడప గడప" కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు, ఈ గ్రామానికి కావలసిన ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. వైయస్సార్ ఆసరా పథకం ద్వారా ఈ ఒక్క గ్రామానికి 63 లక్షల 16 వేల రూపాయలు అందించామన్నారు. ముఖ్యమంత్రి హామీఇచ్చిన విధంగా వైయస్సార్ చేయూత పథకం క్రింద 75 వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి, మూడు విడతలు పంపిణీ చేసి, నాలుగో విడత ఫిబ్రవరి 16వ తేదీ మహిళల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.18,750/- వంతున నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. వై.యస్.అర్. కాపు నేస్తం, నేతన్న నేస్తం, ఇబిసి నేస్తం వంటి మరెన్నో పథకాలను రూపకల్పన చేసి, సమర్ధవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు.ఈ గ్రామంలో నన్ను ఆదరించి, అభిమానించిన మీ ఇంటి బిడ్డగా మీకు అవసరాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వసంతకుమారి,ఎంపీడీవో మహమ్మద్ రఫీ, జడ్పిటిసిటి.నిర్మలమ్మ, యంపిటిసి నోటి సబ్బరత్నమ్మ, సర్పంచ్ వెలిమిరెడ్డి భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోండి






## - కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,

**నెల్లూరు,మేజర్న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఓటర్లంతాఓటు హక్కును సద్వినియోగ పర్చుకోవాలని కమిషనర్ / ఈ.ఆర్.ఓ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., కోరారు. ఓటరు నమోదు అవగాహన కోసం రెండు భారీ ప్రచార వాహనాలను శనివారం నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం నుంచి కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ గా వివిధ ఓటరు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ప్రచార వాహనాలతో ఓటరు నమోదుపై చైతన్యం పెంచుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 60 ప్రచార వాహనాలతో పాటు ఓటరు అవగాహనా క్యాంపులను నగర వ్యాప్తంగా నిర్వహించామని కమిషనర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్" అవార్డును గౌరవ గవర్నర్ చేతుల మీదుగా అందించి ప్రోత్సహించిందని కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త ఓటరుగా ఎన్. వి. ఎస్. పి మరియు ఓటర్ సర్వీస్ యాప్ల ద్వారా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారని, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు యాప్ ను సందర్శించాలని కమిషనర్ సూచించారు. ఓటరు నమోదుకు, ఇతర వివరాలకు యాప్ ద్వారా ఆన్లైన్ లో సేవలు పొందగలరని కమిషనర్ సూచించారు.

ఈ ర్యాలీలో సిటీ ప్లానర్ దేవీ కుమారి, ఎలక్షన్ డి.టి మాధవి, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటా..

## గూడూరు ఎమ్మెల్యే వెలుగు పల్లి వెల్లడి.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానని గూడూరు నియోజకవర్గం ఎంత అభివృద్ధి చేశానని ప్రత్యేక హొదా కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయమంటే వెంటనే చేసి వైసిపి పార్టీలో చేరి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజాసేవకే నా జీవితాన్ని అంకితం చేశానని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చడం కనీసం తిరుపతి ఎంపీగా గూడూరు ఎమ్మెల్యేగా ఉన్న ఒక ఐఏఎస్ అధికారిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే నియోజకవర్గాన్ని నాయకులు కార్యకర్తలు అధికారులు సహకారంతో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన మొదటిగా ఆ పార్టీలో చేరి తిరుపతి ఎంపీగా పోటీ చేశానని ఓడినప్పటికీ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాలు చేరానని.వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యేగా ఎంపీగా గెలిచానని.

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన పని తను చేసుకుపోయానని. గ్రూపు రాజకీయాలు నాకు తెలియని. కొందరు పనిగట్టుకొని తనపై లేనిపోని అపోహాలు సృష్టించి. నియోజకవర్గంలో కొత్త కొత్త పేర్లను తెరపైకి తెచ్చి స్థానికులకే ఇవ్వాలని ఒక వర్గం పట్టు పట్టి తన టిక్కెట్టుకు అడ్డుపడ్డారని తన పార్టీకి ద్రోహం చేసి ఉంటే చర్యలు తీసుకున్న భరిస్తానని ఏ తప్పు చేయని తనకు ఎమ్మెల్యే సీటు గాని ఎంపీ సీటు గాని రాకుండా అడ్డు తగిలి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని .పార్టీ కష్ట కాలంలో ఉంటే పార్టీకి అండగా నిలిచి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చేసిన నన్ను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకే మంగళగిరిలో ఆయనతో కలిశానని. ఆ విషయాన్ని సీఎంజగన్మోహన్ రెడ్డికి చేరవేశానని ఆయన తెలిపారు. గూడూరు నియోజకవర్గం లో గూడూరు రైతు బజార్, కూరగాయల మార్కెట్, ఆటోనగర్, రాజా వీధి, సొసైటీ ,టిటిడి, ఆటోనగర్ గూడూరు పట్టణంలోని అన్ని వీధుల్లో నియెవర్గంలోని అన్ని మండలాల్లో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశానన్నారు. అయినా పార్టీ నన్ను గుర్తించలేదని పార్టీ నమ్మకద్రోహం చేసిందని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని ప్రజలకు సేవ చేయడానికి నా కుటుంబాన్ని వదులుకున్నానని గూడూరు లోనే నివాసం ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలే నాకు దేవుళు ళ్లగా భావించి ప్రజా సేవలోనే తరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని లేకుంటే తదుపరి కార్యచరణ త్వరలో మీడియా ముందు ప్రకటిస్తానని.అధిష్టానం నిర్ణయమే తన శిరోధార్యం అని ప్రజలకు సేవ చేసే వాడిని గుర్తించాలని పార్టీని నమ్ముకుని కష్టకాలంలో ఉన్న వాళ్ళకి అధిష్టానం గుర్తింపు ఇవ్వాలని , ఈసారి ఎంపీ అభ్యర్థిగా గెలిచి తన తడాఖా ఏంటో రుచి చూపిస్తానని ఎంపీగా మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ఐదేళ్లుగా గూడూరు ప్రజలకు సేవ చేసినందుకు. ఎంపీగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేసినందుకు నాకు సహకరించిన ప్రజలకు నాయకులకు,పాదాభివందనమని మీకు సేవ చేయడానికి నా జీవితం ఉందని నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని పాత్రికేయుల ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.

## చట్టాలగురించి తెలిస్తే సత్వరన్యాయం సాధ్యం - న్యాయమూర్తి రాజేష్



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** చట్టాలగురించి తెలిసిఉంటే సత్వర న్యాయం పొందే అవకాశం ఉంటుందని ఆత్మకూరు సీనియర్ సివిల్జడ్జి బి.రాజేష్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో మండల న్యాయసేవాఅధికారసంఘం ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు సీనియర్ సివిల్జడ్జి, మండల న్యాయసేవాఅధికారసంఘం చైర్మెన్ బి.రాజేష్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. సమాజంలో అన్నివర్గాల వారి హక్కుల పరిరక్షణకోసం, విద్య,వైద్యం,ఉపాధిపొందే హక్కులు గురించి. ఏదేని ఆపదలు సంభవించినపుడు, అఘాయిత్యాలు జరిగినపుడు చట్టాలపట్ల అవగాహన కలిగి ఉంటే సత్వర న్యాయం పొందగలరని ఆయన వివరించారు. అందుకే సమాజంలో అన్నివర్గాల వారికి చట్టాలగురించి అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా తరచూ న్యాయవిజ్ఞానసదస్సులు నిర్వహిస్తుంటామన్నారు. ఉచితన్యాయసేవాసహాయపథకం అమలు, వినియోగించుకోవాల్సిన విధానం గురించి ఆయన వివరించారు. అవసరమైనవారు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి రాజేష్ కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎల్.వి.రమణయ్య, కాలేజి ప్రిన్సిపాల్ పి.లక్ష్మిరెడ్డి, కోర్టు ఉద్యోగిని పద్మావతి, దాదాపు 350మంది కాలేజి విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి "పల్లెకుపోదాం" సమాయత్తసభ



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** దేశవ్యాప్తంగా పార్టీ అధిష్టానం నిర్ణయంతో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన "గావ్ఛలో" (పల్లెకుపోదాం) కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించేందుకు ఆపార్టీ నాయకులు శనివారం సమాయత్త, సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక త్రికోటేశ్వరకళ్యాణమండపంలో నిర్వహించిన ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు కరటంపాటి సుధాకర్, మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్రెడ్డిలు ప్రసంగించారు. ఈనెల9నుండి11వతేదీ వరకు పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టి అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం, వారిస్పందన తెలుసుకోవడం ఈకార్యక్రమ లక్ష్యమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 3రోజులుపాటు గ్రామాల్లో పర్యటించి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కోకన్వీనర్ ఉప్పులూరు నరశింహులునాయుడు, సీనియర్ పార్టీ నాయకుడు గున్నం నారశింహారెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి కొలగాని కళ్యాణ్చక్రవర్తి, ఉపాధ్యక్షుడు కొల్లి శ్రీనివాసులునాయుడు, పట్టణ కార్యదర్శి నున్నా సంతోష్కుమార్, నాయకులు ఆళ్ళ మధుసూధనరావు, ఓబుల్రెడ్డి, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ తో వీఆర్ఏ అసోసియేషన్ నేతలు



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లా కి బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజింద్రన్ తో జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు పి. అశోక్ కుమార్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఓ. గున్నయ్య, తిరుమల రాజు తిరుమల రాజు నాగేంద్ర కుమార్ పెంచలయ్య తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిట్టేడులో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం



**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని చిట్టేడు గ్రామంలో వ్యవసాయాధికారులు రైతులకు శనివారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు వరి పంటలో ఎలుకల ఉధృతిని ఎలా నివారించుకోవాలో అవగాహన కల్పించారు. రైతులు ఎలుకల నివారణకు బ్రోమోడయోలోన్ 0.25 శాతము పొడి మందును ప్రతి 100 గ్రాముల ప్యాకెట్ కు, 6 కేజీల వరి నూకలు, 120 గ్రాముల నూనెలో మొత్తం కలుపుకొని 10 గ్రాముల చొప్పున పొట్లాలుగా కట్టి ఎలుకల కన్నములలో వేసినట్లయితే ఎలుకల ను నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఎలుక పై మందును ఒక పర్యాయము తినిన నాలుగు రోజుల తర్వాత రక్తస్రావమై చనిపోవునని ఈ మందుకు మచ్చిక చేయనవసరం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏడిఏ ధనుంజయ రెడ్డి ,నాయుడుపేట సబ్ డివిజన్ ఏడిఏ సుచేంద్ర ప్రసాద్, స్థానిక మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శంఖవరం గ్రామంలో మురుగు కాలువల పూడికతీత



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం శంకవరం గ్రామంలో మురుగు కాలువల పూడిక తీర్థ కార్యక్రమాన్ని చేపట్టారు సర్పంచ్ బి మల్లేశ్వరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది చేపట్టారు పంచాయతీ కార్యదర్శి సురేష్ దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూస్తున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిలువ లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ మురుగునీటి కాలువల పూడికతీయుతను చేపట్టినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి వెంకటరమణారెడ్డి నాగిరెడ్డి సానా గంగిరెడ్డి స్థానికులు ఉన్నారు

## పలుకూరు బావి ప్రాంతాన్ని స్వాధీన పరుచుకున్న పంచాయతీ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని పాతూరు నందు ఉన్న పలుకూరు భావి ప్రాంతాన్ని పంచాయతీ స్వాధీన పరుచుకున్నట్లు సర్పంచి ఎన్ సుజనా తెలిపారు ఈ స్థలం వల్ల పంచాయతీకి ఆదాయాన్ని తీసుకొచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు ఆ ప్రాంతంలో చిల్డ్రన్స్ పార్కు లాంటిది ఏర్పాటు చేసి చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ పని ప్రారంభించామని తెలిపారు భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎవరైనా ఆక్రమించినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు

# టీడీపీ మైనార్టీల గొంతు కోస్తే.... జగన్ న్యాయం చేశారు

### .. రాజకీయాలకతీతంగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించుకుంటాం

### ఎంపీ ఆదాల కార్యాలయంలో ఖలీల్ అహ్మద్ ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నేతలు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...**తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన అబ్దుల్ అజీజ్ కు టీడీపీ గొంతు కోస్తే.... మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు ఎమ్మెల్యే స్థానం కేటాయించారని ఇది సామాజిక న్యాయమని నిదర్శనమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత కంతర్ ఆలీ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జిగా ప్రకటించడంతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపీ కార్యాలయంలో శనివారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం ఖలీల్ అహ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంతర్ ఆలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసే ఒకే ఒక్క పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే టికెట్ ను ఒక మైనారిటీలకు వైఎస్ఆర్ కాంగ్రెస పార్టీ కేటాయించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటుందని విమర్శించారు. రాజకీయాలకతీతంగా నెల్లూరు నగరం, నెల్లూరు జిల్లాలో ముస్లింలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. బారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఖాద్రి మాట్లాడుతూ ఒక సామాన్యుడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సిటీ ఇన్చార్జి గా ప్రకటించడం హర్షనీయమన్నారు. తమకు నిరంతరం న్యాయం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, బారాషాహిద్ దర్గా చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, మాజీ చైర్మన్ రజాక్, ఉమర్, రియాజ్, జాకీర్, అలీబాయి మౌలాలి, అంజాద్, సిహెచ్ సూరిబాబు, పలువురు ముస్లిం, మైనార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ హయాంలో పెట్టుబడులు



### జగన్ రెడ్డి పాలనలో గంజాయి

### జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ

### బొల్లినేని వెంకట రామారావు

**వింజమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం రాష్ట్రానికి కంపెనీలు తీసుకొస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తీసుకువచ్చి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాడని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. శనివారం వింజమూరు పట్టణంలోని అరుంధతివాడ వడ్డిపాలెం లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజా దీవెన యాత్రలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే టిడిపి జనసేన రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు వైసీపీ నేతల కనుసన్నల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందన్నారు. ఆ గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయి అన్నారు. ఇప్పటివరకు అధికార నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు పోలీసులు కూడా ఆక్రమ వ్యాపారం లోకి రంగ ప్రవేశం చేశారంటే ఈ రాష్ట్రాన్ని ఏ స్థాయికి దిగజారుస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి 50892 ఖాళీలు ఉంటే 6100 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను వంచించారన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెరతీసారన్నారు. నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి జగన్మోహన్ రెడ్డి సిద్ధమయ్యాడు కాబట్టి నిరుద్యోగులు జగన్మోహన్ రెడ్డి మోసాలను అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వింజమూరు మండల పార్టీ అధ్యక్షులు గొంగటి రఘునాథరెడ్డి,యారవకృష్ణయ్య,చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసులు గూడ నర్సారెడ్డి, నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు,భాష,మాల్యాద్రి,సుధాకర్ రెడ్డి, హాజరత్, గురజాల వెంకటరమణయ్య గురజాల వాసు నాయుడు కేఎస్ నాయుడు అంకయ్య ఏగినేని శ్రీనివాసులు ఎరుకల నాయుడు దిద్దుగుంట శీను చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాద్ రామ్మోహన్ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ఎస్కే సుభాని ఎస్కే ఇమ్రాన్ బాదుల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రా కదలిరా సభలకు ప్రజలు శూన్యం.

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శ.



**ముత్తుకూరు ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్)** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా కదిలిరా సభలకు జనం రావడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం మండలంలోని దువ్వూరు వారి పాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక సర్పంచ్ అన్నా బత్తిన కృష్ణవేణి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. సైడ్ కాలవలు, సిమెంట్ రోడ్లు, తాగునీటి పథకాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న నేను సిద్ధం సభలకు జనం తండోపదండాలకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సభలే వచ్చే ఎన్నికలకు సమాధానం చెబుతాయని రాష్ట్ర మంత్రి కాకాణి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలు చర్చించుకుంటూ ఉన్నారని ఈ ఎన్నికలకు ప్రజలే స్టార్ క్యాంపియన్లు అని అన్నారు. సర్వేపల్లి మాత్రం మాజీ మంత్రి సోమిరెడ్డి ప్రచారాలు చేసుకుంటున్నారని అయితే ఇంకా ఆయన టికెట్ ఖరారు కాకపోవడం చెప్పుకోదగిన విషయం అన్నారు. మరోసారి సోమిరెడ్డి ఓటమి చెందుతారని రాష్ట్ర మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, స్థానిక నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో సక్సెస్‌ఫుల్‌గా రిజిస్ట్రేషన్ ప్రక్రియ



## -ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు డివిజన్ పరిధిలో ప్రభుత్వం సచివాయాల్లో రిజిస్ట్రేషన్ చేసే నిర్ణయప్రక్రియ సక్సెస్‌ఫుల్‌గా సాగుతుందని స్థానిక ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా పేర్కొన్నారు. ఆమె ఆత్మకూరులో ట్రైనీగా ఆర్డీవో విధులు నిర్వహిస్తున్న విషయం విధితమే. కాగా ఆమె శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ డివిజన్‌లోని 109 రెవిన్యూగ్రామాలకు సంబంధించిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 258 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. కొన్ని సచివాలయాల్లో ఏదేని సర్వర్‌సమస్యలుంటే ఆత్మకూరులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. ఇప్పటివరకు జరిగిన రిజిస్ట్రేషన్‌లలో డివిజన్‌లోని ఏఎస్‌పేట మండలంలో78 రిజిస్ట్రేషన్లు జరిగి ప్రథమస్థానంలో ఉందన్నారు. ఆత్మకూరు మండలంలో 18, అనంతసాగరం మండలంలో 51, ఏఎస్‌పేట మండలంలో 78, ఉదయగిరి మండలంలో 48, మర్రిపాడు మండలంలో 23, సంగం మండలంలో 43 జరిగాయని, కలువాయి,సీతారామపురం మండలాల్లో కూడా ప్రక్రియ సాగుతుందని సంజనాసిన్హా వెల్లడించారు. తాను శిక్షణలో భాగంగా మర్రిపాడు మండలంలో నెలరోజులపాటు తహశిల్దారు విధులను, ఆత్మకూరులో 10రోజులపాటు ఆర్డీవో విధులను నిర్వహించానని, అనేక వివాదాస్పద సమస్యలను కూడా గమనించి అధ్యయనం చేశానని, పరిష్కారచర్యలు కూడా తీసుకున్నానని సంజనాసిన్హా పేర్కొన్నారు. ఈ శిక్షణా సమయంలో క్షేత్రస్థాయిలోని పరిణామాలను అధ్యయం చేసేలా, పరిశీలిచేలా, అవగాహన పొందేలా ఎంతగానో దోహదపడిందని, భవిష్యత్తులో తన విధుల నిర్వహణకు ఉపయోగకరమని సంజనాసిన్హా అభిప్రాయపడ్డారు.

# కమీషనర్‌ను సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో నూతనంగా మున్సిపల్ కమీషనర్‌గా నియమితులై గురువారం బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లాను శనివారం స్థానిక తెలుగుదేశం నాయకులు కలిసి తమవంతుగా సన్మానించి స్వాగతించారు. కమీషనర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంలతో సన్మానించిన పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ 36సంవత్సరాలపాటు పురపాలక శాఖలో వివిధ హెూదాల్లో అనుభవం, కమీషనర్‌గా కీలకప్రాంతాల్లో పనిచేసిన ఫజులుల్లా ఆత్మకూరు కమీషనర్‌గా నియమితులు కావడం సంతోషదాయకం,అత్యంత ప్రయోజనకరమని పేర్కొన్నారు. తమవంతుగా కమీషనర్ విధులకు సహకరిస్తామని, ఆత్మకూరులో ప్రధానంగా ప్రజారోగ్యపరిరక్షణ, పారిశుధ్య మెరుగుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని వారు కమీషనర్‌ను కోరారు. తప్పకుండా శ్రద్ధ చూపుతానని కమీషనర్ ఫజులుల్లా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు తోడేటి వెంకటయ్య, గోరీషబ్బీర్, మస్తాన్, నజీర్, దండు ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, ఒంటేరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను సన్మానించిన వైసిపి మహిళాకౌన్సిలర్లు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో నూతనంగా మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లాను శనివారం పలువురు వైసిపి మహిళాకౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి స్వాగతించి అభినందనలు తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగమ్, కొవ్వోలు రమాదేవి, పుచ్చలపల్లి రాధిక, గుడి సంధ్య, టి.తిరుపతమ్మలు కమీషనర్ ఫజులుల్లాను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి ఆత్మకూరు కమీషనర్‌గా నియమితులు కావడం సంతోషదాయకమంటూ అభినందించారు. అపారఅనుభవజ్ఞులైన నూతన కమీషనర్ ఫజులుల్లా విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని, ఆత్మకూరులో అభివృద్ధి, సంక్షేమం, పారిశుధ్యమెరుగు, తాగునీటిసరఫరా సక్రమంగా జరగడం, వీధిదీపాలు అన్నిప్రాంతాల్లో సక్రమంగా వెలిగేలా తదితర అంశాలన్నింటిలో ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయాలని వారు కమీషనర్‌ను కోరారు. తనవంతుగా శాయశక్తులా అందరి సమిష్టి సహకారంతో ఆత్మకూరు మున్సిపల్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, అన్నివార్డుల్లో పర్యటించి అధ్యయనం చేస్తానని, క్రమం తప్పకుండా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తానని ఫజులుల్లా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్ , కార్యాలయ ఉద్యోగి నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆత్మకూరు క్రీడాకారులు

## -మంత్రి “కాకాణి”చే 35వేల నగదుబహుమతి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సచివాలయంకు చెందిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారురులు కె.అశోక్, సి.హెచ్.కార్తికేయలు ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్‌లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్సుకు ఎంపికయ్యారు. ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్ సచివాలయ, మున్సిపల్, నియోజకవర్గ స్థాయిల్లో ఆత్మకూరులో జరుగగా అశోక్,కార్తికేయలు పాల్గొని ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అక్కడ పోటీల్లో పాల్గొని జిల్లా ఫస్ట్‌గా నిలిచారు. దాంతో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతులమీదుగా 35వేల రూపాయల నగదుబహుమతి, షీల్డ్, సర్టిఫికేట్లను స్వీకరించారు. జిల్లా ఫస్ట్‌గా నిలిచిన అశోక్, కార్తికేయలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈసందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు వారిని అబినందించారు. స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన నియోజకవర్గంకు చెందిన అశోక్, కార్తికేయలు క్రీడాపోటీల్లో అధ్వితీయప్రతిభ చూపి జిల్లా ఫస్ట్‌గా నిలువడం ఆనందదాయకం,గర్వకారణం అని పేర్కొంటూ వారిరువురిని అభినందించారు.



రాష్ట్రస్థాయిలో కూడా ప్రథములుగా నిలవాలని ఆకాంక్షిస్తూ వారికి ఆల్‌దిబెస్ట్ తెలిపారు. గ్రామీణక్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా వివిద స్థాయి పోటీలు నిర్వహించడంతోపాటు రాష్ట్ర స్థాయిలో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్సును ప్రవేశపెట్టారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

# విశ్వం గురించి అందరికీ అవగాహన ఉపయోగకరం -డాక్టర్ సుధాకర్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విశ్వం (ప్రపంచం) గురించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగిన అవగాహన అత్యంత ఆవశ్యకం, ప్రయోజనకరమని ఆత్మకూరుకు చెందిన జనవిజ్ఞానవేదిన సీనియర్ నాయకులు, స్థానిక కెకెఆర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గుండవరపు సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షనాతరగతులు జరుగతుండగా డాక్టర్ సుధాకర్‌రెడ్డి గత రెండేళ్ళుగా విశ్వం గురించి పవర్‌పాయింట్‌ద్వారా సేకరించిన అంశాలను గురించి పవర్‌పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా చూపుతూ వివరించారు. ఉపాధ్యాయులకు తగినంతగా అవగాహన ఉంటే విద్యార్థులకు సులభతరంగా వివరించగలరని, పవర్‌పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా చిత్రాలను చూపుతూ వివరిస్తే సులభంగా అర్ధమవుతుందని డాక్టర్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిజ్ఞానసముపార్జన నేటి ఆధునిక సాంకేతిక యుగంలో ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ఎంయివో షేక్ నజీర్‌బాషా, జనవిజ్ఞానవేదిక నాయకులు హెచ్.హరికృష్ణ, ఎం.గంగాధరం, లక్కు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యంకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ లో నామినేటెడ్ పదవి.



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ లో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ లో డిజిటల్ మిషన్ సభ్యులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం ను కేంద్ర ఆరోగ్యమంత్రి నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. దేశ వ్యాప్తంగా ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ఆయుష్ మానాభారత్ పథకాని పటిష్టంగా అములు చేయడం కోసం ఈ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఉంటారని తెలిపారు.మన రాష్ట్రం నుంచి ఇద్దరకు మాత్రమే నియమించబడ్డారు.డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం ప్రస్తుతం ఆర్‌ఎస్ఎస్ నెల్లూరు అధ్యక్షులుగా, జయభారత్ హాస్పిటల్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.నన్ను నియమించిన కేంద్ర మంత్రికి, నా నియామకానికి సహకరించిన సంఘ్ పెద్దలకు ధన్యవాదములు తెలియచేశారు. నా మీద నమ్మకం తో ఇచ్చిన బాధ్యత ను ప్రజలకు కోసం ఉపయోగిస్తానని తెలోపారు.

## నారాయణ లో విజయవంతంగా ప్లాస్టిక్ సర్జరీ శస్త్ర చికిత్స.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నారాయణ హాస్పిటల్ లో ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అత్యవసర శస్త్ర చికిత్స విజయవంతమైంది. నెల్లూరు నగరానికి చెందిన మహేష్ రెడ్డి భవన నిర్మాణం వద్ద రంపపు మిషన్ ప్రమాదంలో, అతని ఎడమ చేతికి, ఎడమ కాలికి తీవ్ర గాయమై, అధిక రక్తస్రావం కావడంతో హుటాహుటిన నారాయణ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొని వచ్చారు. నారాయణ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి, డాక్టర్ రాచూరు శ్రీలక్ష్మి పరీక్షించి, ప్రమాదంలో అతని చేతి, కాలి వేళ్ళ రక్తనాళాలు, నరాలు తెగిపోయినట్లు గుర్తించారు. వెంటనే అత్యవసరంగా అతనికి శస్త్ర చికిత్సను నిర్వహించి, తెగిపోయిన రక్తనాళాలను, నరాలను అతికించి రక్త సరఫరా పునరుద్ధరించే శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ సాధారణంగా ఇటువంటి కేసులు అత్యవసరంగా, శస్త్ర చికిత్స నిర్వహిస్తే, మంచి ఫలితం ఉంటుందని, చెప్పారు. నారాయణ హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహించేందుకు అనువుగా సదుపాయాలు, వైద్య బృందం అందుబాటులో ఉన్నందున, ఈ పేషెంట్ కు తెగిపోయిన రక్తనాళాలను, నరాలను విజయవంతంగా శస్త్ర చికిత్స అందించమని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో డాక్టర్ శ్రీ లక్ష్మి నేతృత్వంలోని వైద్య బృందం, చికిత్సలు, సేవలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. గతంలో ప్లాస్టిక్ సర్జరీ అంటే చెన్నై, హైదరాబాదు మెట్రో నగరాలకు వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సి వచ్చేదని, అతి తక్కువ ఖర్చుతో మెట్రో నగరాలకు దీటుగా నారాయణ హాస్పిటల్ లో వైద్య సేవలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్తు వైద్య నిపుణులు డాక్టర్ ప్రభావతి, డాక్టర్ రవీంద్రారెడ్డి, ఏజీఎం శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పలువురి బాధితులను పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం డాక్టర్ రామస్వామి వైద్యశాలలో లో చికిత్స పొందుతున్న పలువురిని ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. కావలి పట్టణం 11వ వార్డు తెలుగుదేశం పార్టీ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వాళ్ళ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద ఎలా జరిగింది అనేది అడిగి తెలుసుకున్నారు. అలాగే బోగోలు మండల అలిచర్ల బంగారుపాలెం కి చెందిన లక్ష్మయ్య ను కూడా కావ్య కృష్ణారెడ్డి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. రామస్వామి గ్రామస్తులు కొండూరు చిట్టిబాబును కూడా పరామర్శించి డాక్టర్ల సూచనలు పాటించాలని కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు అలాగే మండలం అన్నవరం గ్రామం చెందిన పత్తి శ్రీనివాసులు అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న అతని కావ్య కృష్ణారెడ్డి పరామర్శించి వారి కుమారునితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ రామస్వామి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఉండి ప్రజలకు మేలైన సేవలు అందించాలని అలాగే చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం కూడా అందించాలని కృష్ణారెడ్డి కోరారు.

## నారా భువనేశ్వరి ని కలిసిన మన్నవ రవిచంద్ర ,మలిశెట్టి.



**కావలి :మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న" నిజం" గెలవాలి అనే కార్యక్రమం కి విచ్చేశారు. వారిని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి వారు అభినందనలు తెలిపారు. రాజకీయ పరిస్థితుల గురించి కొద్దిసేపు వారితో చర్చించినట్లు సమాచారం.


## బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన ప్రియదర్శిని మహిళా మండలి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల ముసునూరు నందు ప్రియదర్శిని మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు ఖాదర్ బాషా మరియు ఖాదర్ బి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సుజాత, శ్యాంప్రసాద్ విశ్రాంతి ఉప తాసిల్దారి సిరాజ్ మాట్లాడుతూ, చిన్న వయసులో ఆడపిల్లలకు బలవంతు వివాహాలు జరిపినందువలన వారికి ఆరోగ్యపరమైన సమస్యలు శారీరక మరియు మానసిక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి 18 సంవత్సరాలు పూర్తయిన వారికి పెళ్లిళ్లు పెళ్లిళ్లు చేయరాదని కేవలం విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వస్తుందని తెలిపారు. మీ బిడ్డలను బాగా చదివించుకొని మంచి ఉన్నత స్థితికి ఎదిగేందుకు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన పెంచుకోవాలని వారు తెలిపారు. కరోనా సమయములో మూడు అడుగుల దూరం పాటించారు అలాగే పాటించాలని సూచనలు సలహాలు తెలిపారు. అబ్దుల్ హాలీం ఒక శ్లోకంతో పెళ్లికి ఎందుకు తొందర, చదువుకో ముందర మీ జీవన విధానం మారాలంటే విద్యుతో సాధ్యమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగో సమస్య షేక్ జమీర్ , టైం టు హెల్ప్ రమేష్, గుడ్ మెన్ బ్రహ్మయ్య, ఆశ్రమ పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు

## నెల్లూరులో వైభవంగా జగన్నాథ రథయాత్ర -వేలాది మంది భక్తులకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. నెల్లూరు సంతపేటలోని నాలుగు కాళ్ల మండపం నుంచి మినీ బైపాస్ రోడ్ లోని పివిఆర్ కళ్యాణ మండపం వరకు భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథయాత్ర కన్నుల పండుగగా సాగింది. ఈ రథయాత్రలో పాల్గొన్న భక్తులకు రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో విపిఆర్ ఫౌండేషన్ తరపున వేలాదిమంది భక్త జనులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జగన్నాథ రథయాత్రలో వేమిరెడ్డి దంపతుల పాత్ర అమోఘం అన్నారు. భక్తులకు ప్రసాద వితరణ మరువలేనిదని చెప్పారు.

## చిగురుపాటి మధు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక 12వ వాలంటీ చిగురుపాటి వాణి భర్త చిగురుపాటి మధు ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విషయం తెలుసుకొని మరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే రామిరెడ్డి భరోసా ఇచ్చారు. వీరితోపాటు 12 వ వార్డు ఇంచార్జి అఖిలగుంట మాల్యాద్రి కూడా పాల్గొన్నారు.

## కావ్యాని కలిసిన జబర్దస్త్ నటుడు శాంతి స్వరూప్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు సేవా తత్పరుడు కావ్య కృష్ణారెడ్డి గురించి తెలుసుకొని జబర్దస్త్ నటుడు శాంతి స్వరూప్ శనివారం ఆయన గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించి ,ఒక మొక్కను బహుమతిగా అందించారు. అనంతరం శాంతి స్వరూప్ మాట్లాడుతూ, కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న మంచి పనులు, సేవా కార్యక్రమాల గురించి శాంతి స్వరూప్ కొనియాడి, మా మద్దతు మీకే అని తెలియజేశారు.

# ఇసుకాసురులను ఇంటికి పంపండి.ప్రజానేత చంద్రబాబుకు మద్దతు తెలపండి:తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.



### వైకాపా పాలనలో అన్యాయాలు,

### అరాచకాలే తప్ప,అభివృద్ధి శూన్యం.

### ఇంటింటింలో తెదేపాకు నీరాజనం.హద్దులు దాటిన

### అభిమానం,స్పీడందుకున్న సైకిల్ పార్టీ ప్రచారం.

### గుణపాడులో ఇంటింటికీ తేదేపా,బాబు షూరిటీ భవిష్యత్తు

### గ్యారెంటీపై ముమ్మర ప్రచారం.

**చిట్టమూరు మేజర్ న్యూస్** పేదవాడి సొంత ఇంటి అవసరాల కోసం పక్కనే ఉన్న ఇసుకను తెచ్చుకోలేని సామాన్యుడు,అక్రమార్జనే ధ్యేయంగా ఇసుకను వ్యాపారంగా మార్చి బయట రాష్ట్రాలకు ఎగుమతి చేసి పకృతి సంపదను దోచుకుంటున్న వైకాపా ఇసుకా సురులను ఇంటికి పంపాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు విమర్శించారు. శనివారం చిట్టమూరు మండలం గుణపాడులో ఇంటింటికి తెలుగుదేశంలో జన నీరాజనాలు అందుకోగా,హద్దులు దాటిన ప్రజాభిమానంతో స్పీడ్ అందుకున్న సైకిల్ పార్టీ బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీపై ముమ్మర ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టో పై ఇంటింట ప్రచారం నిర్వహించి,కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు చంద్రబాబు పాలనలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తే,ప్రస్తుతం స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతం ఆనుకుని ఉన్న గుణపాడులో సామాన్యుడు చిన్నపాటి ఇల్లు నిర్మించు కోవాలన్నా రాజకీయ పర్మిషన్లు,వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి వైకాపా పాలనలో నెలకొందన్నారు.బూటకపు పర్మిషన్లతో పకృతి సంపదను కొల్లగొట్టి,లక్షలాది రూపాయలు దోచుకుని ఈ ప్రాంత రైతాంగం,ప్రజల తాగు,సాగునీటి వనరులకు విఘాతం కలిగించారని ఆరోపించారు.తెదేపా హయాంలో గుణపాడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్న ఆయన వైకాపా పాలనలో అన్యాయాలు,అక్రమాలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు.అందరికీ అండగా,అభివృద్ధే అజెండాగా
గూడూరు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పనిచేశారని ఇంటింటికి తెలుగుదేశంలో ప్రజా మన్నన లందుకుని,కొనియాడిన స్థానికులు ప్రతిగడపలోనూ వైకాపా దుశ్చర్యలను విమర్శిస్తుండడం 2024లోవైకాపా అడ్రస్సు గల్లంతవ్వడం ఖాయన్నారుఅంతకుముందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,దివంగత వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,జిల్లా రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,గుండు బోయిన కస్తూరయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపు లూరి చెంచురామాచారి,కె మణి,జి శీనయ్య,అంకబాబు, బందిలి అంకయ్య,సిహెచ్ మురళీధర్, సుబ్రమణ్యం, శ్రావణ్, స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, కొండ్లపూడి శ్రీకాంత్ రెడ్డి,గణపతి,రమేష్, సుధీర్, నాగుర్,ముని సుందరయ్య లతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓఉపాధ్యాయుడు అప్పులోళ్ళకి కుచ్చుటోపి... ఆపై ఐపి నోటీసులా...



### లబో దిబో మంటున బాధితులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఇటీవల విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు ప్రజలకు కుచ్చుటోపి పెట్టి ఆపై ఐపి నోటీసులు ఇచ్చి అదృశ్యమవడం, ఈ వార్త కావలి పట్టణము మరియు నియోజకవర్గం ఉపాధ్యాయులు, ప్రజలలో కలకలం సృష్టించింది. వివరాల్లో వెళ్తే కావలి మండలంలో బట్లదిన్నె గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు జూదాలకి, బెట్టింగులు, షేర్స్ కు బానిసై స్కూలుకు సక్రమంగా విధులకు హాజరు కాకపోయినప్పటికీ అక్కడ పనిచేస్తున్న సాహౌ పాధ్యాయునితో ఉపాధ్యాయుడు లాలూచీ తో అక్కడ విధులకు హాజరు కాకపోయినప్పటికీసజావుగా సాగిపోతుంది. అయితే ఉపాధ్యాయునికి ఉన్న చెడు వ్యసనముల వలన కావలి పట్టణంలోనే తోటి ఉపాధ్యాయులు మరియు ఫైనాన్షియరస్ మరియుచిట్ ఫండ్స్ కంపెనీలో అప్పులుగాషుమారు 2.5 కోట్లు తీసుకొని వారికి డబ్బులు ఇవ్వడంలో విఫలమయ్యారు. అప్పులు ఇచ్చిన వారికి ఏ విధంగా సమాధానం చెప్పాలా అని ఒక మాస్టర్ ప్లాన్ వేశారు ఆ ఉపాధ్యాయుడు. గత కొద్ది రోజుల నుంచి ఒక ప్లాన్ ప్రకారం స్కూల్ కి సెలవు పెట్టి వి. ఆర్ తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం అప్పులు ఇవ్వవలసిన వారికి చిట్ఫండ్స్ కి ఫైనాన్స్ కంపెనీలకు బాకిదారులకి ఐ.పి నోటీసులు వెళ్లడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం వారు విషయం తెలుసుకొని సంబంధిత అధికారులవద్ద విచారణచేయగా నిజమేనని తెలిసినది.ఇలా ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారో.... ఒక పవిత్రమైన ఉపాధ్యాయుని వృత్తిలో ఉండి ఇటువంటి దుర్వేసనలకు బానిసై సమాజానికి చెడ్డ పేరు తీసుకొస్తున్న ఉపాధ్యాయులపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజాసంఘాలు బాధితులు కోరుతున్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల మిగతా పనిచేసే తోటి ఉపాధ్యాయులకి చెడ్డ పేరును తీసుకొస్తుందని, గతంలో కూడా కొంతమంది ఉపాధ్యాయులు ఇదే విధముగా అప్పులు తీసుకొని అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినట్టు సమాచారం. ఉన్నత అధికారులు మరి ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. ఉన్నత అధికారులకు ఉపాధ్యాయులకు మధ్య ఉన్న లావాదేవుల సంబంధమా... లేక వీరిలో వారి పాత్ర ఏమైనా ఉందా... అనేది ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎంఈఓ ని "సూర్యా ప్రతినిధి" వివరణ అడగ్గా ఆ ఉపాధ్యాయుడు మా దగ్గరకు వచ్చినమాట నిజమే కానీ వి ఆర్ అడగడం జరిగిందని అతని వ్యక్తిగత విషయాన్ని మేము ప్రశ్నించకుండా ఆ పత్రాలను తీసుకొని ఉన్నత అధికారులకు పంపడం జరిగిందని, ఈ విషయంలో మా ఇద్దరి ఎంఈఓ లకు ఎటువంటి సంబంధం లేదని ఎంఈఓ వెంకటసుబ్బయ్య వివరణ ఇచ్చారు.

# యువకుడు అనుమానాస్పద మృతి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరుపురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలోని కొత్తగుంట లో యువకుడు అనుమానాస్పద మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు మృతదేహం ఉందని పోలీస్ లకు సమాచారం ఇవ్వడం హుటాహుటిన గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని వెలికి తీశారు. గూడూరు రూరల్ ఎస్ఐ కథనం మేరకు సోమవారం రాత్రి గూడూరు పట్టణానికి చెందిన గోళ్ళ కృపానందం( 29) కనిపించడం లేదని కుటుంబ సభ్యులూ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారన్నారు. శనివారం చెన్నూరు లోని కొత్త గుంట ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం ఉందని స్థానికులు సమాచారం ఇవ్వడంతో,మృతదేహం గూడూరు కి చెందిన కృపానం దం (29)గా గుర్తించామన్నారు. . మృతుడి కి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. ఇతను బ్యాంక్ లో మెసెంజర్ గా పని చేస్తున్నారన్నారు.మృత దేహం పైఎటువంటి గాయాలు లేవన్నారు. కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఎంపిక



**కోట మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఎంపికను సిపిఎం కార్యాలయంలో జిల్లా ప్రెసిడెంట్ జి శ్రీధర్ అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యు జేఎఫ్ రాష్ట్ర నాయకులు వలిగిలం.గోపి,కోశాధికారి జే. తులసీరామ్ లు పాల్గొన్నారు. కమిటీలో గూడూరు డివిజన్ ప్రెసిడెంట్ వంజివాక. మోహన్, వైస్ ప్రెసిడెంట్ ఉమ్మడి.శశిధర్,డివిజనల్ కమిటీ మెంబెర్ నెల్లిపూడి బాబు,ప్రధాన కార్యదర్శి పిట్టి రాజేంద్ర,ట్రెజరర్ ముత్యాలయ్య,డివిజనల్ సంయుక్త కార్యదర్శి తిరుమల శెట్టి నారాయణ లును ఎంపిక చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు గోపి జి.శ్రీధర్, కోశాధికారి తులసిరామ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసంపోరాడుతామని, అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలు పాఠశాలలో చదువుకోవడానికి రాయితీ విషయం,అలాగే ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు హౌస్ సైట్లు,హెల్త్ కార్డులును కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.అంతేకాకుండా అక్రమంగా జర్నలిస్టులపై జరిగే దాడులను నిర్మూలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి గూడూరు డివిజన్ ఇంచార్జ్ వెంకట్రావు,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

### బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంప్.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధరంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నాగులవరం గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేశారు. నాగులవరం గ్రామ సచివాలయ పరిసర ప్రాంతాలలో క్లీనర్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. దోమలు పెరగకుండా పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని దోమల వలన అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిసర ప్రాంతాలు ఎంత శు భ్రంగా ఉంటే ప్రజలు అంత ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై . విజయ లక్ష్మి,ఎన్ ఎస్ ఎస్ పిఓ బి.వెంకటసుబ్బయ్య, కృష్ణమూర్తి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎం మణిరత్నం, సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని ఎంఈవో–2 టీ.శ్రీనివాసులు సూచించారు. శనివారం పట్టణంలోని బీసీ కాలనీ తెలుగు ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరీక్షించారు. సులభతరహాలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి తగు సూచనలు. సలహాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలి -పోర్ట్ సి ఓ ఓ రాజన్ బాబు.



భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని అదానీ కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు తెలిపారు శనివారం పోర్ట్ లో నిర్వహించిన 35వ జాతీయ రహదారుల భద్రత వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకుని సురక్షితంగా ప్రయాణం సాగించాలని కోరారు ఆదానికృష్ణపట్నం పోర్టులో భద్రత తోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రమాద రహిత పోర్ట్ నిలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.గత వారం రోజులుగా పోర్ట్ లో భద్రత వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఉద్యోగులకు కార్మికులకు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు రహదారుల భద్రతపై నిర్వహించిన కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి ఆయన బహుమతులను అందించారు అలాగే అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో కృష్ణపట్నం సర్కిల్ సీఐ వెంకటరెడ్డి ఎస్సై శ్రీనివాసరెడ్డి కలిసి అదాని విద్యా మందిర్ విద్యార్థులచే ముత్తుకూరు లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రజల్లో రోడ్డు భద్రతా అవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, సేఫ్టీ హెడ్ రామకృష్ణ, వివిధ విభాగాలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరాధ్య దైవం జగన్



## - సంక్షేమ పథకాల ప్రదాత

## ముఖ్యమంత్రి: ఎమ్మెల్సీ మేరిగ

**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు పట్టణంలోని సీఆర్ రెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో వారు పాల్గొని మాట్లాడారు. పట్టణ సమీపంలోని సాయి నగర్ లో ఏర్పాటై ఉన్న సిఆర్ రెడ్డి కల్యాణ మండపంలో శనివారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సంబరాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను దేవసేనమ్మ ప్రారంభించారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన తినుబండరాలు, ఇతర వస్తువులను వారు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. వేదికపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. సభా వేదిక వద్ద మహిళలు చేసిన కోలాటం వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. ఆసరా నిధులకు సంబంధించిన చెక్కును మేరిగ మురళీధర్, దేవసేనమ్మ తదితరుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పాదయాత్ర సమయంలో మహిళలు కలిసి అడిగిన విధంగానే ఆసరా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హ్రుదయాల్లో ఆయన నిలిచి పోయారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలను జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆమె వివరించారు. ఈ ఆసరా సంబరాల్లో కమిషనర్ వెంకటేశ్వర్లు, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు,నాయకులు కోడూరు మీరారెడ్డి,కోదండ రామయ్య,సాయి,గోపాల్ యాదవ్,ముని,పూర్ణ,గఫూర్ ,ఆల్తాఫ్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్ధికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : కిలివేటి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. శనివారం పెళ్లకూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులపంపిణీ కార్యక్రమంను ఎపియం మునిరాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూ త పథకాల ద్వారా అందిస్తున్న నగదుతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అడుగుల వేయాల న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నా రన్నారు. అనునిత్యం ప్రజా సేవకై పరి తపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డికి మహిళలంతా అండగా నిలవాలని కోరారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి వైయఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లేలా చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగనన్న ను ముఖ్యమంత్రి



చేసుకోవాలని తెలిపారు.అనంతరం లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పిడి జ్యోతి,ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,వైస్ ఎంపిపి సుధా రాణి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం,ఎఎంసి వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రమణ్యం,జేసీస్ కన్వినర్ రఘునాయుడు, నాయకులు పివి రమణా రెడ్డి,వీరకుమార్, అట్ల కృష్ణయ్య,మట్టిపాటి చెంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో వైకాపా వైఫల్యం.

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, ఫిబ్రవరి 3( మేజర్ న్యూస్)** అన్ని రంగాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం మల్లూరు గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీమంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర. సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, ముసునూరు శ్రీనివాసులురెడ్డి, వై కోదండ రామయ్య,మండల తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి ,పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, నియోజకవర్గ మత్స్యకార కమిటీ అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, రమణయ్య, తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు , మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అలిముత్తు, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, దళిత నాయకులు పట్టపు నరసింహం , పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో దోపిడీ ఎక్కువైందని ప్రజలు తగ్గిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసా కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కొరత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 కోట్లతో గౌతమ్మి స్మృతివనం: మేకపాటి



**ఉదయగిరిమేజర్ న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఆవరణలో రూ.5 కోట్ల వ్యయం తో దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వ్యవసాయ కళాశాలతోపాటు స్మృతివనం ఏర్పాటు చేయే ఎప్రాంతాన్ని కళాశాల యాజమాన్యం. నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని కలిసి విన్నవించామన్నారు. ఉదయగిరిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుతో కడప, ప్రకాశం, కర్నూల్, నెల్లూరు జిల్లాల విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. భవిష్యత్తులో కళాశాలను యూనివర్శిటీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ టీగోపికృష్ణ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి జడ్పీ కోఆప్షన్ ఎ సభ్యులు తాజుద్దీన్, నాయకులు మట్ల రామయ్య. లక్ష్మయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం











-రాష్ట్ర మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వకారణం.

-మేనకూరు పంచాయతీ అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి .


-మేనకూరు ప్రాంత ప్రజల హృదయాలలో జీవించి ఉన్న మహనీయుడు ప్రజా నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

-ఫలించిన కట్టా. సుధాకర్ రెడ్డి కల వైఎస్సార్ స్మృతి వనం

-వైయస్సార్ స్మృతి వనం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

-వైయస్సార్ స్మృతి వనం ఏర్పాటుకు కృషిచేసిన నాయుడుపేట జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డికి అభినందనలు

**వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డి**




**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మండలంలోని మేనకూరులో సకల సౌకర్యాలతో నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనకూరు ప్రాంతంలో సెజ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వైయస్సార్ స్మృతి వనం ప్రాంగణంలో డిజిటల్ లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, బల్క్ మిల్క్ డ్రగ్ యూనిట్లను, మంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు, అలాగే నాడు నేడు పథకం ద్వారా నిర్మించిన అదనపు పాఠశాల గదులను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పలువురు సీనియర్ వైసీపీ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.ఆయన వెంట వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య తదితరులు ఉన్నారు.

# విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ షేక్.కరీం సాహెబ్ కు ఘన సన్మానం చేసిన సీఐ శ్రీనివాసులు రెడ్డి







**-మచ్చలేని మంచి పోలీస్ కి ఘనంగా సన్మానించిన నాయకులు అభిమానులు**

**-1992 నుండి 2024 జనవరి 31వ తేదీ వరకు ఒక్క రిమార్క్ లేకుండా విధులు నిర్వహించి పోలీస్ వ్యవస్థకి వన్నెతెచ్చిన షేక్ .కరీం సాహెబ్ కి అభినందనలు సీఐ శ్రీనివాసులు రెడ్డి.**

**-పదవీ విరమణ సన్మాన సభలో పలువురు ప్రశంసలు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ షేక్ కరీం సాహెబ్ దంపతులు.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** క్రైమ్ బ్రాంచ్ నాయుడుపేటలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ షేక్ కరీమ్ సాహెబ్ కు శుక్రవారం ఘన సన్మానం జరిగింది. నాయుడుపేట పట్టణంలోని డిఎస్ఆర్ కళ్యాణమండపంలో నాయుడుపేట సీఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పోలీసులు విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ కరీం సాహెబ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీం సాహెబ్ దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కరీం సాహెబ్ వృత్తి పట్ల అంకితభావంతో నిజాయితీగా చేసిన సేవలను పలువురు కొనియాడారు.క్రైమ్ బ్రాంచ్ లో 1992 నుండి 2024 జనవరి 31వ తేదీ వరకు రియల్ పోలీసుగా సేవలందించి, పలువురు ఎస్పీల వద్ద వందకు పైచిలుకు అవార్డులు,రివార్డులు సొంతం చేసుకున్న కరీం సాహెబ్ ఆదర్శప్రాయుడని సీఐ శ్రీనివాసులు రెడ్డి కొనియాడారు.ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ,విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడిళ్ళకు లోను కాకుండా,కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచి వందకు పైగా అవార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించారన్నారు.1992 నుంచి క్రైమ్ డిపార్ట్మెంట్లో విధి నిర్వహణలో మచ్చలేని మనిషిగా ఎస్పీల దగ్గర మన్ననలు పొందారన్నారు. క్రియా బ్యాంకు దోపిడీ కేసులో దొంగలను పట్టుకుని,రికవరీ చేయడంలో ఆయన తెగువ అనన్య సామాన్యమన్నారు. వివిధ చోరీ కేసులలో పరిష్కారం చూపి వెంకటగిరి ఆర్యవైశ్య సంఘం,గూడూరు లైన్స్ క్లబ్ వారి మన్ననలు పొంది ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసలు అందుకుని,చదలవాడ ట్రస్ట్ ద్వారా బెస్ట్ కానిస్టేబుల్ అవార్డులను సొంతం చేసుకున్నారన్నారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ప్రస్తుతం క్రైమ్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ కరీం సాహెబ్ అంతర్రాష్ట్ర ముఠా దొంగలను పట్టుకుని లక్షలాది ప్రాపర్టీ లను ,రికవరీ చేయడంలో చూపిన తెగువకు ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఘనత ఆయనదేనన్నారు. కష్టజీవిగా,రైతుబిడ్డగా తనదైన ముద్ర వేసుకుని రాణిస్తున్న కరీం సాహెబ్ తీరు అందరికీ ఆదర్శమన్నారు. ఆయన సేవలను కొనియాడిన పలువురు షేక్ కరీం సాహెబ్,షేక్ సలీమా దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించి,శేష జీవితం ప్రశాంతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సిఐ శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, సంజీవన్న యువసేన అధ్యక్షులు పొట్లపూడి రాజేష్, అత్తివరం కే గోపాల్ రెడ్డి, నాయుడుపేట పోలీస్ స్టేషన్ పోలీసులు. బంధువులు. అన్నదమ్ములు అక్క చెల్లెలు అభిమానులు .కరీం సాహెబ్ పెద్ద కుమారుడు షేక్ సిరాజ్. సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు, రెండవ కుమారుడు డాక్టర్ ఆర్తో ఎంబిబిఎస్ పీజీ నెల్లూరు నారాయణ,తమ్ముడు షేక్ నజీర్ బాషా నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి నెల్లూరు జిల్లా బ్రాంచ్ మేనేజర్, తమ్ముడు షేక్ మజీద్. మజీద్ మెడికల్ జామియా మసీద్ నాయుడుపేట . షేక్ ఇమ్రాన్. షేక్ ముంతాజ్ బేగం. చెల్లెలు. షేక్ కరిముల్లా. బావ. షేక్ పౌజియా. పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.